క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలంలోని దేవత్‌పల్లి తండా గేటు వద్ద ఉన్న తెలంగాణ రాష్ట్ర గిరిజన బాలికల గురుకుల విద్యాలయంలో పీజీటీ ఫిజికల్ సైన్స్, జేఎల్ ఫిజిక్స్ సబ్జెక్టులను ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు పార్ట్ టైమ్ ఉద్యోగానికి అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.ఇంద్రావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో 55 శాతం, బీఈడీలో 50శాతం మార్కులతో పాటు టెట్ అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు సెల్.83339 25377కు సంప్రదించాలని కోరారు.

10వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు గడువు

మిర్యాలగూడ అర్బన్ : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు పొందేందుకు ఈనెల 10వ తేదీ వరకు చివరి తేదీ అని బకల్‌వాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న తనంలో చదువుకు మధ్యలో దూరమైనవారు చిరు ఉద్యోగులు, మహిళలు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పుట్టిన తేదీ, కుల ధృవీకరణ, ఆదార్‌కార్డు, రెండు పాస ఫోటోలు ఓపెన్ టెంత్‌కు అడ్మిషన్ చేసుకోవాలని, పై వాటితో మెమో, టీసీ లను ఉన్న వారు ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ వి.సత్యానారయణరెడ్డి ని సంప్రదించాలని కోరారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ ఎన్నిక

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలోని భవన నిర్మాణ కార్మికులు మంగళవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా వల్లెపు నాగార్జున,కమిటీ అధ్యక్షులుగా ఇబ్రాహీం, కార్యదర్శిగా ఖలీల్, కార్యవర్గ సభ్యులు ఎం.రాముయాదయ్య, ఇస్మాయిల్, మురళి, పల్లవుల వెంకటరమణ, పశువుల కాశయ్య, వల్లపు రామకృష్ణ,నాని, కుతుబుద్దీన్ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

భూ తగాదాలో పలువురికి గాయాలు

చందంపేట : మండలంలోని ముర్పునూతల గ్రామంలో మేరెడ్డి వీరారెడ్డి, బాల్‌రెడ్డి, అంతిరెడ్డి మల్లారెడ్డి, అంతిరెడ్డి దామోదర్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డిలు మంగళవారం తమ వ్యవసాయ పొలం వద్ద గెట్టు విషయంలో మాట మాట పెరిగి కర్రలతో దాడికి దిగారు. అందులో మేరెడ్డి వీరారెడ్డి, బాల్‌రెడ్డి, అంతిరెడ్డి లక్ష్మి, అంతిరెడ్డి గీతలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ విషయమై ఎస్‌ఐ క్రాంతికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాధితుడికి పరామర్శ

నిడమనూరు : ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయాల పాలైన నిడమనూరు మాజీ సర్పంచ్ బొల్లం బాలయ్యను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ మంగళవారం పరామర్శించారు. మండల కేంద్రంలో బొల్లం బాలయ్య స్వగృహానికి వెళ్లి ఘటన వివరాలను తెలుసుకుని త్వరగా పూర్తి స్థాయిలో కోలుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీపీ సలహాదారు పురుషోత్తం, నాయకులు పోషం శ్రీనివాస్ గౌడ్, అబ్దుల్ హలీం, సైదులు, శ్రీనివాస్, రాజశేఖర్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంజయ్య సేవలు మరువలేనివి

మిర్యాలగూడ అర్బన్ : కార్మికుల కోసం పని చేసిన నకిరేకంటి అంజయ్య సేవలు మరువలేనివి అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. అంజయ్య వర్ధంతి కార్యక్రమం సందర్భంగా మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతం రెడ్డి, బిఎం.నాయుడు, బావండ్ల పాండు, వరలక్ష్మి, మందరాజు, నాగుల్‌మీరా, గోవర్ధన్‌రెడ్డి, సురేందర్, బుచ్చిబాబు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న చంద్రమౌళి

కొండమల్లేపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంకం చంద్రమౌళి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని సోలిడార్ బధిరుల పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కూరెళ్ల కష్ణచారి, మాకం మహేశ్, ఏలె యాదయ్య, చేరిపల్లి విజయలక్ష్మి, మాదిరెడ్డి సంధ్యారెడ్డి, బీష్మాచారి, బాలరాజు, గాజుల రాజేశ్, చేరిపల్లి యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠమైనవి

దేవరకొండ : తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించాలని దేవరకొండ ఇన్‌చార్జ్ సీడీపీఓ ఖతీజాబేగం అన్నారు. మంగళవారం దేవరకొండ మండలం తూర్పుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అలియాఅంజుమ్, సఫియా, విజయలక్ష్మి, రాధ, చిట్టెమ్మ పాల్గొన్నారు.

త్రిపురారం : తల్లి పాలల్లో వ్యాధి నిరోధకశక్తి అధికంగా ఉంటుందని, బిడ్డ పుట్టిన గంట లోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని అంగన్ వాడీ సూపర్ వైజర్ ఫరిధా బేగం అన్నారు. మంగళవారం దామరచర్ల ప్రాజెక్ట్ త్రిపురారం సెక్టార్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో అంగన్ వాడీ కేంద్రంలో కమ్యూనిటీ బేస్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శైలజ, మల్లేశ్వరి, అశ్విని, కుమారి, ముందాజ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం ఆలగడప సెక్టార్ పరిధిలోని సుబ్బారెడ్డిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ముర్రుపాల ఆవశ్యకతపై ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధిక వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచరు అంజమ్మలతో పాటు గర్భిణీలు, బాలింతలు తదితరులున్నారు.

తల్లిపాల వారోత్సవాలు

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బుడ్డోనితండాలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ తల్లులు, గర్భవతులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలని సూచించారు. శిశువు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని సూచించారు. గర్భవతులు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టిచర్ సుజాత, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.



దేవరకొండ : అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ సీడీపీఓ ఖతీజాబేగం

డిండి : బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠమైనవని ఎంపీపీ మాధవరం సునీతా జనార్దన్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఎంపీటీసీ ఏటి.రాధిక కృష్ణ,అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేణుకారెడ్డి,పీహెచ్‌సీ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశలు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండల కేంద్రంతోపాటు మండలంలోని చిల్కమర్రి, రోళ్లకల్లు, సూర్యపల్లి గ్రామాల్లో మంగళవారం ఏసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మిమూనా, సూపర్‌వైజర్ మంజుల, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు పాల్గొన్నారు.



డిండి: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆరోగ్య పరీక్షలకు వెళ్లిన గర్భిణులకు ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్‌రావు, హెల్త్ సూపర్‌వైజర్ సత్యనారాయణరెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు శోభ, రమాదేవి, మనేమ్మ, ఎఎన్‌ఎంలతో పాటు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : గర్భిణి కాన్పు వెంటనే గంటలోపు ముర్రుపాలను పిల్లలకు తాగించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని జిన్నాయిచింత గ్రామంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మర్రి అనిత, పాఠశాల టీచర్ వద్దిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ వి. శశికళ, ఆయా నిర్మల గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



త్రిపురారం : అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



పెద్దఅడిశర్లపల్లి : అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు



మిర్యాలగూడ టౌన్: సుబ్బారెడ్డిగూడెంలో..

'సాగర్' అభివృద్ధిపై జానారెడ్డిని నిలదీయాలి

త్రిపురారం : సాగర్ నియోజక వర్గంలో 36ఏళ్ల ఎమ్మెల్యేగా చేసిన జానారెడ్డి, తన హయాంలో ఎం అభివృద్ధి చేశాడో నిలదీయాల్సిన సమయం వచ్చిందని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ ఫండ్ పథకాల ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ మాజీ సీఎల్పీ నేత కుందూరు జానా రెడ్డిపై రాజకీయ విమర్శలు చేశారు. 2014కు ముందు ఉన్న అభివృద్ధిని ఇప్పుడు ఉన్న అభివృద్ధిని ప్రజలు గమనించాలన్నారు. అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేశాడని, ఇప్పుడు నేను అభివృద్ధి చేస్తానని కొడుకు గంగిరెద్దు వేశాలు వేసుకొని ఊర్ల మీద పడి తిరుగుతున్నాడన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి సీఎం కేసీఆర్ భాస్ అని, కాంగ్రెస్, బీజేపీలు సీఎం కుర్చీ కోసం 20మంది నేతలు కొట్టుకుంటారన్నారు. అలాంటి పార్టీలు రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తాయని ఏద్దేవా చేశారు. లంచాలు లేకుండా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు బీఆర్‌ఎస్ పాలనలో సీఎం కేసీఆర్‌కే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి, ఎంపీపీ అనుముల పాండమ్మ, తహసీల్దార్ కేసీ ప్రమీలా, మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు, మాధా ధనలక్ష్మి, జిల్లా నాయకులు కామర్ల జానయ్య, ఇండ్ల నాగరాజు, పావనగుండ్ల వెంకటాచారి, భైరం కృష్ణ, రామచంద్రయ్య, నగిరి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ నాగరాజు, యూత్ అధ్యక్షుడు రవి కుమార్ నాయక్, అవిరెండ్ల సైదులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భగత్

బీఆర్‌ఎస్‌లో చేరిక

మండల కేంద్రానికి చెందిన 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు రైతు వేదిక వద్ద ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. చేరిన కాంగ్రెస్ కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



హాలియాలో : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే భగత్, ఆర్టీసీ ఉద్యోగులు

హాలియా : ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తూ రాష్ట్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయంపై హాలియా పట్టణంలోని ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం హాలియా పట్టణంలో సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్, ఆర్టీసీ ఉద్యోగులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకు 2019లో ఆర్టీసీ కార్మికులు 52రోజుల పాటు సమ్మె చేయగా, సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని ఆర్టీసీని భవిష్యత్‌లో ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆర్టీసీ ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, హాలియా, నిడమనూరు మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్, బీఆర్‌ఎస్ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు, ఆర్టీసీ ఉద్యోగులు మార్కెట్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మార్కెట్ డైరెక్టర్లు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ముఖ్యమంత్రి ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం డిపో వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఉద్యోగులు, కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో వీలినం చేసుకుంటున్నామని సీఎం ప్రకటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి, ఎంఎఫ్ యాదగిరి, అకౌంటెంట్ శ్రీనువాస్, సుపరిండెంట్ యాదగిరి, ఎస్‌ఎం భిక్షమమ్మ, జనార్దన్, పరంగి నాగేశ్వర్‌రావు, ఆర్టీసీ కానిస్టేబుల్ జానకిరాంరెడ్డిలతో పాటు ఉద్యోగులు, ఉన్నారు.

దేవరకొండ : టీఎస్–ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం దేవరకొండ డిపోలో ఉద్యోగులు, కార్మికులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్, పలువురు కార్మికులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయి, ఉద్యోగులు, కార్మికులు, తదితరులున్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ : అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన 133మందికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.36.66లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు ఆయన గుర్తుచేశారు. పేదల చెంతకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో డిండి ఎంపీపీ మాధవరం సునీతాజనార్దన్, చింతపల్లి సుభాష్, రహత్‌అలీ, మల్లారెడ్డి, సర్వయ్య, అనంతగిరి, నర్సింహ్మా, జయప్రకాష్, కృష్ణ ఉన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని ధర్నా

మిర్యాలగూడ : జర్నలిస్టులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఇళ్ల స్థలాల పట్టాలను అందించాలని మిర్యాలగూడ జర్నలిస్టులు మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వీరి ధర్నాకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, బీఎస్పీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ జె.రాజు, సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదొద్దీన్, జర్నలిస్టులు అయూబ్, వెంకన్న, మహేష్, అస్లాం, నాజీమొద్దిన్, మంద సైదులు, వంశీ, భాస్కర్, మనోజ్, నరేందర్‌రెడ్డి, నాగాచారి, రమేష్, జయరాజు, అరుణ్, నాగరాజు, బండ వేణుగోపాల్‌రెడ్డి, రమేష్‌నాయక్, రామకృష్ణ, ఉమర్, రఫి, నాగేందర్, శ్రీను, శ్యామ్, నర్సింహా, సైదులు, మహేష్, సురేష్ పాల్గొన్నారు.



జర్నలిస్టులు చేపట్టిన ధర్నాలో మాట్లాడుతున్న బీఎల్ఆర్

మెరుగైన వైద్య సేవలు అందించాలి

చింతపల్లి : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గడియగౌరారం పల్లె దవాఖానాను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు పొంచి ఉన్నందున వైద్య సిబ్బంది గ్రామాల్లో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ కృష్ణకుమారి, మండల వైద్యాధికారి శ్రీదేవి ఉన్నారు.

సాయినాథుడిని దర్శించుకున్న డీఎంహెచ్ఓ

మండల కేంద్రంలోని షిర్డీ సాయినాథుడిని మంగళవారం జిల్లా వైద్యాధికారి కొండల్‌రావు దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ భక్తితో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ కృష్ణకుమారి, మండల వైద్యాధికారి శ్రీదేవి, వైద్య సిబ్బంది ఉన్నారు.

దేవరకొండ : దేవరకొండ ప్రాంతీయ ఆస్పత్రిని డీఎంఅండ్‌హెచ్ఓ అనిమళ్ల కొండల్‌రావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆయన ఆరా తీశారు. ఆస్పత్రిలో ఇన్ పేషంట్, అవుట్ పేషంట్ వార్డులతో పాటు డయాలసిస్ వార్డును ఆయన పరిశీలించారు. ఆస్పత్రిల్లో వైద్యసేవలందిస్తున్న వైద్యుల వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ రాములునాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ కృష్ణకుమారి, ఎన్‌హెచ్‌ఎం అధికారి ఉమ, ఆస్పత్రి వైద్యులు, తదితరులున్నారు.



చింతపల్లి : గడియగౌరారం పల్లె దవాఖానాను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ

పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి




విద్యార్థులకు నోట్‌బుక్స్, బ్యాగులు అందజేస్తున్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు

మిర్యాలగూడ : ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌలిక వసతుల కల్పనకు కస్తూరి ఫౌండేషన్ కృషిచేస్తుందని ఆ ఫౌండేషన్ సభ్యుడు గుడిపాటి కోటయ్య అన్నారు. మంగళవారం దామరచర్లలోని మండల పరిషత్ పాఠశాలలోని 120మంది విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్ సహకారంతో నోట్ బుక్స్, బ్యాగ్‌లను అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం, పేద విద్యార్థుల అభివృద్ధి కోసం కస్తూరి ఫౌండేషన్ ఎనలేని కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాషానాయక్, డొంకల వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ సభ్యులు నవీన్‌రెడ్డి, సిద్దు, ఉపాధ్యాయలు ఇందిర, వెంకటరత్నం, రవి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : పేద విద్యార్థులు విద్యకు దూరం కావకుండా వారి అభ్యున్నతికి పాటుపడేందుకే కస్తూరి ఫౌండేషన్ పని చేస్తుందని ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య అన్నారు. మంగళవారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీపార్క్, నందిపాడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 350 మందికి నోటు పుస్తకాలు, బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంగోతు కురువానాయక్, కృష్ణవేణి, ఫౌండేషన్ సభ్యులు నవీన్‌రెడ్డి, సిద్దు, ఉపాధ్యాయులు నాగేందర్, సురేందర్, వాణిశ్రీ, రాంరెడ్డి, కిరణ్, రాజ్యలక్ష్మి, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులకు స్టడీ మెటీరియల్, బ్యాగుల పంపిణీ

నిడమనూరు : మండలంలోని ముకుందాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8–10 తరగతులకు చెందిన బాలికలకు స్టడీ మెటీరియల్, స్కూల్ బ్యాగులను కేసీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. కేసీఆర్ రాష్ట్రంలో విద్యకు ఎంతో ప్రాదాన్యత ఇస్తున్నారని, ముఖ్యంగా బాలికల అక్షరాస్యత శాతం వందకు వంద ఉటుందని వివరించారు. తల్లిదండ్రులు కూడా బాలికలను చదువులో ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకట రెడ్డి, ఇంచార్జ్ హెచ్‌ఎం కే సత్యం, ఉపాధ్యాయులు నీలిమ, కే అశ్విన్, ఎన్ వెంకటేశ్వర్లు, శారద, నాయకులు అరుణ్, వెంకటేశ్వర్లు, ఫైసల్ అలీ పాల్గొన్నారు.



స్టడీ మెటీరియల్, బ్యాగులు పంపిణీ చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

పత్తి చేలకు వడలు తెగులు

గుర్రంపోడు : ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని పత్తి చేలకు శిలీంద్రాలు ఆశించి వడలు తెగులు, సూక్ష్మదాతు లోపాలను గుర్తించినట్లు మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి తెలిపారు. మంగళవారం గుర్రంపోడు, కొప్పోలు గ్రామాల్లోని పత్తి చేనులను ఆయన పరిశీలించారు. వడలు తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ మూడు గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల మొదళ్లలో చుట్టూ నేలపై పోయాలన్నారు. అదే విధంగా సూక్ష్మదాతు లోపాల నివారణకు మల్టీకే 5గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున, మరియు మెగ్నీషియం సల్ఫేట్ 10గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి మొక్కపై పిచికారీ చేయాలని సూచించారు.



గుర్రంపోడులో పత్తి చేలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయాధికారి

అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు సిండికేట్‌గా మారి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వెంటనే అరికట్టాలని తీసుకోవాలని కోరుతూ టీఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కాశయ్య, నాగేందర్‌లతో పాటు పలువురు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీత్లా పండుగ

పెద్దఅడిశర్లపల్లి : గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సీత్లా పండుగను మంగళవారం పెద్దఅడిశర్లపల్లి మండలం అంగడిపేట తండాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తండాలోని యువతులు,మహిళలు, యువకులు డప్పు వాయిద్యాలతో బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి సీత్లా భవాని అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేథ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సీత్లా వేడుకల్లో పాల్గొన్న గిరిజన మహిళలు

వేములపల్లి ఎస్ఐగా విజయ్‌కుమార్

వేములపల్లి : మండల నూతన ఎస్ఐగా దాచేపల్లి విజయ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్రీను నల్లగొండ సీసీఎస్‌కు బదిలీపై వెళ్లగా సీసీఎస్ నుంచి విజయ్‌కుమార్ వేములపల్లికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తానన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్

ట్రాఫిక్ ఎస్ఐగా మోహన్

మిర్యాలగూడ అర్బన్ : మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐగా బండి మోహన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వీఆర్‌లో ఉన్న మాడుగులపల్లి ఎస్ఐగా పనిచేసి ప్రస్తుతం షీటీంలో సిటీ మెసేజ్‌గా విధులు నిర్వహిస్తున్న బండి మోహన్‌ను ట్రాఫిక్ ఎస్ఐగా నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మోహన్ మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తానని తెలిపారు.



బండి మోహన్

గ్రూప్‌-2 పరీక్షను వాయిదా వేయాలి

మిర్యాలగూడ అర్బన్ : గ్రూప్–2 పరీక్షను వాయిదా వేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడావత్ రవినాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఆదరణ, పోటీ ఉన్న గ్రూప్–2 పరీక్షకు ముందు గురుకుల పోటీ పరీక్షలు, జూనియర్ లెక్చరర్ పరీక్షలు ఉండడంతో అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.

వరద బాధితులకు బీఎల్ఆర్ చేయూత

మిర్యాలగూడ అర్బన్ : ములుగు జిల్లాలో వరద బాధితులను ఆదుకోవాలని అక్కడి ఎమ్మెల్యే సీతక్క పిలుపు మేరకు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బీఎల్ఆర్ 45 రకాలతో కూడిన నిత్యావసర కిట్లను పంపారు. ఈ కిట్లను మంగళవారం యువజన కాంగ్రెస్ నాయకులు గాంధీ భవన్‌లో అందజేసినట్లు తెలిపారు. సీతక్క ప్రజలను ఆదుకోవాలని కోరుత ఈ కిట్లను పంపినట్లు బీఎల్ఆర్ పేర్కొన్నారు.

ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మిర్యాలగూడ : ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కర్నాటి రమేష్ అన్నారు. మంగళవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రముఖ వైద్యులు టి.శరత్‌బాబు ప్రారంభించారు. ఈ నెల 1 నుంచి 15 వరకు నందిపాడు రోడ్డులో లయన్స్ డాక్టర్ జాడి.రాజు వైద్యశాల పక్కన ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టు హమీదొద్దిన్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మాశెట్టి శ్రీనివాస్, లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ సీజే ఎస్ఎస్ దివ్యాంగ అధ్యక్షుడు కోల సైదులు, సెక్రటరీ లింగయ్య, రాంబాబు, బిఎం.నాయుడు తదితరులు పాల్గొన్నారు.